నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 28 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 28, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16



## ఎన్నికల విధుల్లో తప్పులు చేయొద్దు

సమర్థవంతంగా పని చేయాలి

లేదంటే క్రమ శిక్షణ చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్‌రాస్

II





## ఎక్మోతో వైద్యం దక్కింది ప్రాణం

గోవా నుంచి ఎయిర్ అంబులెన్స్‌లో నగరానికి..

18 నెలల చిన్నారికి ప్రాణం పోసిన రెయిన్ బో

11 నెలల మరో పాపకు 22 రోజుల చికిత్స

కిమ్స్ కడిల్స్ చికిత్సతో కోలుకున్న చిన్నారి

12



## ధాన్యం కొనుగోళ్లు.. ఎల్లుండే ప్రారంభం

12

మేడ్చల్ జిల్లాలో 12 కొనుగోలు కేంద్రాలు

వరి క్వింటాలుకు

మొదటి రకం - రూ. 2,203

రెండో రకం - రూ. 2, 183





# ఉపాధి హబ్ హైదరాబాద్

ప్రపంచ మేటి పరిశ్రమలకు కేరాఫ్..

తొమ్మిదేండ్లలో 12,862 పరిశ్రమలు

7,42,790 మందికి ఉపాధి

62,690 కోట్ల పెట్టుబడులు

స్వరాష్ట్రంలో దేశ, విదేశీ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారింది. ఔటర్ చుట్టూ పరిశ్రమలతో జిల్లా ఉపాధి హబ్‌గా అవతరించింది. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతుల కల్పనతో పారిశ్రామిక ప్రగతి ఎల్లలు లేకుండా విస్తరిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన పారదర్శకమైన 'టీఎస్‌ఐపాస్'విధానంతో పారిశ్రామిక రంగంలో అద్భుతాలను సృష్టిస్తున్నది. 9 ఏండ్లలోనే మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో 62,690.48 కోట్ల పెట్టుబడులతో 12,862 పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఏకంగా 7,42,790 మందికి ఉపాధి కల్పించింది. మరిన్ని పరిశ్రమలు ప్రారంభదశలో ఉండటంతో ఎంతోమందికి ఉపాధి లభించనుంది.

- మేడ్చల్ /రంగారెడ్డి, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)

సెంటర్ స్ప్రెడ్‌లో..



2014-2023 వరకు హైదరాబాద్ చుట్టూ వచ్చిన పరిశ్రమలు

| | పరిశ్రమలు | పెట్టుబడులు | ఉపాధి |
|---|---|---|---|
| మేడ్చల్ | 11,610 | రూ. 15,628 కోట్లు | 2,26,939 |
| రంగారెడ్డి | 1,252 | రూ. 47,062 కోట్లు | 5,15,851 |




2018లో శంషాబాద్‌లో.. దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో ఎల్బిట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఆధ్వర్యంలో స్థాపితమైన మొదటి ప్రైవేట్ అన్‌మ్యాన్‌డ్ ఏరియల్ వెహికిల్ (యూఏవీ) యూనిట్

# కాంగ్రెస్‌లో కుత కుత

నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి జ్వాలలు

రెండో జాబితాలో ప్యారాచూట్ నేతలకు పెద్దపీట

పీజేఆర్ వారసుడు విష్ణుకు జూబ్లీహిల్స్ టికెట్ నిరాకరణ

మైనంపల్లికి వర్తించని ఉదయపూర్ తీర్మానం విష్ణుకు వర్తింపు

మహేశ్వరంలో మారిన సీను.. పోటీ చేయనన్నా తెరపైకి కేఎల్ఆర్


III


ఎప్పుడెప్పుడా అని కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్న రెండో జాబితా రానే వచ్చింది. రావడం రావడమే.. హైదరాబాద్ మహా నగర పరిధిలో పెద్ద ఎత్తున చిచ్చును రాజేసింది. ప్రధానంగా కీలకమైన స్థానాల్లో ప్యారాచూట్ నేతలకు పెద్దపీట వేయడంతో అసంతృప్తులు రగిలిపోతున్నారు. జాబితా రాత్రి రావడంతో అసమ్మతి నేతలు ప్రస్తుతానికి మాటల తూటాలు మాత్రమే పేలుస్తున్నారు. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి శనివారం కార్యరూపం దాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

- సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)



# టాప్‌గేర్‌లో కారు

కాంగ్రెస్, బీజేపీలను వీడి బీఆర్ఎస్‌లోకి..

ఎన్నికల సమరంలో గులాబీ పార్టీ దూకుడు

కారెక్కిన ఏఎస్ రావు నగర్ కార్పొరేటర్

సనత్‌నగర్, జూబ్లీహిల్స్‌లోనూ చేరికలు




శుక్రవారం తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నేతల చేరికల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు


లోపలి పేజీల్లో..


ఎన్నికల సమరంలో బీఆర్ఎస్ దూకుడు ఏకపక్షంగా సాగుతున్నది. అటు చేరికలు, ఇటు ప్రచారంలో అభ్యర్థులు టాప్‌గేర్‌లో వెళుతున్నారు. అభ్యర్థులకు అడగడుగునా ఘనస్వాగతం లభిస్తున్నది. ఇప్పటికే రెండు మార్లు ప్రచారం పూర్తి చేసుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులకు అన్ని వర్గాల నుంచి మద్దతు పెరుగుతున్నది. అంతర్గత కలహాలు, నిరాశ, నైరాశ్యంతో విపక్ష పార్టీలోని నాయకులు ఆ పార్టీలను వీడుతూ గులాబీ కండువా కప్పుకుంటున్నారు. శుక్రవారం మంత్రి హరీశ్‌రావు సమక్షంలో టీపీసీసీ మాజీ సెక్రటరీ, ఉప్పల్ నియోజకవర్గ ఆశావహులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ఏఎస్ రావు నగర్ కాంగ్రెస్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష కారెక్కారు. దీంతో పాటు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ సమక్షంలో పలువురి కాంగ్రెస్, బీజేపీ నేతలు గులాబీ కండువా కప్పుకున్నారు.

- సిటీబ్యూరో, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ)